imma™

# Sakshi Daily

## Our Economic practices saved the day : CM

**Date: 01-11-2010 | Edition: Hyderabad | Page: 4 | Source: Bureau | Clip size (cm): W: 7 H: 7**

**Clip: 1 of 1**

### మన ఆర్థిక విధానలే గట్టెక్కించాయి: సీఎం

సిటీబ్యూరో, న్యూస్‌లైన్: ప్రపంచాన్ని కుదిపేసిన ఆర్థిక మాంద్యం ప్రభావం మన దేశంలో పెద్దగా లేకపోడానికి మనఆర్థిక విధానాలే కారణమని ముఖ్యమంత్రి రోశయ్య అభిప్రాయపడ్డారు.ఆర్థిక రంగ నిపుణుడు కొమ్మమూరు నర్సింహమూర్తి రాసిన 'ఆర్థిక భారతం' పుస్తకాన్ని ఆదివారం తాజ్ బంజారాలో ఆయన ఆవిష్కరించారు. ఈ రోశయ్య సభలో మాట్లాడుతూ తెలుగులో ఆర్థికపరమైన అంశాలపై పుస్తకం రావటం ఆహ్వానించదగ్గ పరిణామమన్నారు. కేంద్ర మంత్రి దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ సామాన్యుడికి ఆర్థిక రంగ అంశాలు చేరాల్సి ఉందన్నారు. భారతదేశంలో వ్యవసాయ, పారిశ్రామిక రంగాల మధ్య ఎంతో వ్యత్యాసం ఉందని లోక్‌సత్తా నేత జయప్రకాశ్‌నారాయణ పేర్కొన్నారు. 2040 నాటికి ప్రపంచంలో తిరుగులేని ఆర్థిక శక్తిగా భారత్ ఆవిర్భవిస్తుందని 'ట్రామ్' ఛైర్మన్ జీఎస్ శర్మ తెలిపారు. పుస్తక రచయిత నర్సింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.